RK అగ్ని న్యూస్
The Power Of Truth

నవంబర్ : 09 గురువారం సంపుటి : 27 సంచిక : 249

## బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రసాదరావు



అగ్నిన్యూస్, అమరావతి : బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ గా కుప్పం ప్రసాదరావు ను నియమిస్తూ బుధవారం నాడు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. చక్రాయపేట మండలం లోని కె.రాజుపాలెం గ్రామానికి చెందిన కుప్పం ప్రసాదరావు వైకాపా పార్టీకి బ్రాహ్మణ సంఘానికి సేవలు చేసినందుకు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి ఇచ్చారు. ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు ఉంటుందని అన్నారు . ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ కు డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు నేను కృతజ్ఞతగా ఉంటానని అన్నారు ఎంపీ అవినాష్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, వైయస్ భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు . డైరెక్టర్ పదవి రావడంతో నా మీద బాధ్యత పెరిగిందని బ్రాహ్మణుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

### ఎమ్మెల్యే కెపీని ఘనంగా సత్కరించిన

# కొనకనమిట్ల నాయకులు



అగ్నిన్యూస్,మార్కాపురం:మార్కాపురం నియోకవర్గం కొనకనమిట్ల మండల నాయకులు బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డిని ఘనంగా సత్కరించారు. మార్కాపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మరోసారి కెపి నాగార్జునరెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేయనున్నట్లు స్పష్టం కావడంతో కొనకనమిట్ల నాయకులు ఈ సన్మానం నిర్వహించారు. ఇటీవల మార్కాపురంలో జరిగిన సామాజిక సాధికార సభ సందర్భంగా పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, మార్పాఉరం సీటు కెపి నాగార్జునరెడ్డికే అని ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పార్టీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పీటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ ఇన్‌చార్జి శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలపై

## విద్యాశాఖ సెక్రటరీ, కమిషనర్ లకు ఆపస్ వినతి





అగ్నిన్యూస్, ఒంగోలు: అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ విద్యాశాఖ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ లను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శవన్న బాలాజీలు బుధవారం కలసి వినతి పత్రం అందజేసి పరిష్కరించాల్సిందిగా కొరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలని, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ సంబందించిన 117 ఉత్తర్వులను ఉపసంహరించుకుని 53 ఉత్తర్వులు ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని, జిపిఎస్ జీవో 116 ను ఉపసంహరించుకోవాలని, ప్రతి ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా హెడ్మాస్టర్, పిడి పోస్టులు కేటాయించాలని, నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీ ని వెంటనే నిర్వహించాలని, 2500 పారితోషకంతో పనిచేసిన స్కూల్ అసిస్టెంట్లకు వారి పారితోషకం విడుదల చేయాలని, డిఇవో పూల్ లో ఉన్న పండిట్ పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఉప విద్యాధికారి పోస్టులు భర్తీ చేయాలని, హై స్కూల్ ప్లస్ లో పనిచేస్తున్న పీజీటి లను రెగ్యులర్ గా నియమించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ లెక్చరర్ లను రెగ్యులర్ చేయడం సరికాదని జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ గా ప్రమోషన్ ఇవ్వాలని, ఎంఈఓ 1 మరియు ఎంఈఓ 2 లకు సమాన అధికారాలు ఇవ్వాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించి వారి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరామని వారు తెలిపారు.

# జగనన్న ప్రజలకు చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి చేరవేద్దాం

### ● ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా

<u>అగ్నిన్యూస్,గిద్దలూరు</u>

ఆంధ్రప్రదేశ్ రాష్టంలో జగనన్న ప్రజలకు చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి వివరించి గతపాలన, నేటి జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేద్దామని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. బుధవారం గిద్దలూరు పట్టణంలోని బస్టాండ్ దగ్గరలో గల విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం మరియు శిక్షణ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 9వ తేదీన ప్రారంభించబోతున్న కార్యక్రమం గురించి వైసీపీ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే అన్నా వివరించారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే అన్నా, పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ జగనన్న ప్రజలకు చేస్తున్న మంచిని నియోజకవర్గ పరిధిలోని వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, వాలంటీర్ లు సచివాలయాల వారీగా ప్రతి ఇంటికి వివరించాలన్నారు. కావున ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యులందరం కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, జగనన్న దార్శనికతతో కూడిన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో పురోగమనాన్ని కొనసాగించేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే అన్నా పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే... ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా, సచివాలయాల వారీగా కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఇంటింటి ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సచివాలయం పర్యటన సమయంలో మొదటి రోజు సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డ్ ఆవిష్కరణ అనంతరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఊరు లేదా గ్రామ పెద్దలతో డిన్నర్ మరియు రాత్రి బస చేస్తారన్నారు. మరుసటి రోజు అందరూ కలిసి ఇంటింటికి ప్రచారం చేయడం జరుగుతుందన్నారు.





గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు మండల ప్రజల చిరకాల స్వప్నమైన రంగాపురం - అర్ధవీడు రోడ్డుకు రూ.25 కోట్ల నిధులు విడుదల చేయడం, అలాగే నరవ సచివాలయం నుండి కొంగలవీడు గ్రామ ప్రజల సౌకర్యార్థం రూ. 4 కోట్లు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు రావడం సంతోషదాయకమని ఎమ్మెల్యే అన్నా తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా వెనుకబడ్డ అర్ధవీడు మండలం భౌగోళికంగా రెండు పాయలుగా ఏర్పడి, మండల కేంద్రానికి వెలగలపాయ లోయలోని సుమారు 10 గ్రామాలు దూరంగా ఉండడంతో సుమారు 60 కి.మీ చుట్టూ తిరగాల్సి ఉండడంతో.. రాకపోకలకు, అభివృద్ధికి తీవ్ర విఘాతంగా ఉన్న సంగతి నియోజకవర్గ ప్రజలకు విదితమే. గౌరవ ముఖ్యమంత్రి జగనన్న గిద్దలూరు నియోజకవర్గంపై ఉన్న ప్రత్యేక అభిమానంతో ఆమోదం తెలపడం జరిగింది. ఈ రోడ్డు పూర్తయితే...సదరు లోయ గ్రామాలకు మండల కేంద్రానికి రాకపోకల దూరం 60 కి.మీ నుంచి 12 కి.మీ కు తగ్గుతుందన్నారు. అర్ధవీడు మండలంలో 13,500 ఎకరాలకు సాగునీరు,20 గ్రామాలకు తాగునీరు అందించే వెలగలపాయ-పాపినేనిపల్లె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు రూ.51.16 కోట్లు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇన్ని చేస్తున్న జగనన్నను, ఎమ్మెల్యేగా నన్ను మీరు ఎల్లప్పుడూ ఆదరిస్తారని, ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి జగనన్న సహృదయతకు, ఔదార్యతకునా తరపున, గిద్దలూరు నియోజకవర్గం తరపున, ప్రత్యేకించి అర్ధవీడు మండల ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ లు, వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లు, నగర పంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, కో -ఆప్షన్ సభ్యులు, మండల ఇంచార్జి, మండల కన్వీనర్ లు, సచివాలయ కన్వీనర్ లు, పలువురు వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సోషల్ మీడియా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# డి.యం తీరుకు వ్యతిరేకంగా నిరసన



అగ్నిన్యూస్, పొదిలి: పొదిలి ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ విధానాలకు స్వస్తి పలకాలని కోరుతూ బుధవారం యూనియన్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సుల కండిషన్,కలెక్షన్, ఆయిల్ గురించి అవగాహన లేకుండా డిపోలో ఉన్న సర్వీసులన్నీ రోజుకు ఒక రకంగా మారుస్తూ ప్రయాణికులకు ఏ రోజు ఏ సర్వీసు ఏ టైమునకు వస్తున్నది తెలియకుండా సంస్థను నష్టాల బాటలో నడుపుచున్నారాన్నారు. యూనియన్ నాయకులు ప్రశ్నించినప్పుడు వారిని వారి విధానాలను లెక్కచేయకుండా మాట్లాడుతుండడంతో సంస్థ నష్టాల బాటలో నడుస్తోందని అధికారులు వెంటనే చొరవ తీసుకొని వలసినదిగా వారు కొరారు.

# ఎన్ఆర్ఈజిఎస్ పై సమీక్షా సమావేశం



అగ్నిన్యూస్,మార్కాపురం: యంపిడిఓ టి చందన ఆధ్వర్యంలో బుధవారం ఎన్ ఆర్ ఈ జి ఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిడిఓ చందన పెదనాగులవరం, జమ్మనపల్లి జి పి ల ఎఫ్ ఏ లను ఎస్ టి మాండేస్‌లో దృష్టి పెట్టాలని కోరారు. ఎస్ టి లు, ఎస్సీలు, హెచ్ హెచ్ లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎఫ్ ఏ లను కోరారు. గ్రామాల్లోని ప్రణాళిక ప్రక్రియ యొక్క పనులు , ప్రాముఖ్యతను గుర్తించడంలో క్లార్ట్ సాధనం గురించి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కమ్యూనిటీ సోక్‌పిట్‌ల గ్రౌండింగ్ మరియు రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. హార్టికల్చర్ యొక్క మనుగడ సంగ్రహంపై దృష్టి పెట్టలని ఆదేశించారు. సమావేశంలో ఎపిఓ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఆడిటోరియం భూమి పూజలో ఎమ్మెల్యే



అగ్నిన్యూస్, మార్కాపురం: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 17.50 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఆడిటోరియంకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి కి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తోకపల్లి లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



అగ్నిన్యూస్, పెద్దారవీడు : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలంలోని యూనిట్ 47 తోకపల్లి గ్రామంలో 231 బూతు యస్సీ పాలెంలో టిడిపి నాయకులు భవిష్యత్తుకు గ్యారెంటీ – ఇది బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు షూరిటీ బాండ్లను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తమకు అందే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు టీడీపీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డీ, క్లస్టర్ ఇంచార్జి జడ్డా. రవి, ఐ టి డి పీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి చిన్న శేషు,చిన్న ఏసు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుందురును సన్మానించిన ఉత్తమ్ కుమార్



అగ్ని న్యూస్,మార్కాపురం: అంబేద్కర్ భవన్, ఏర్పాటుకు సహకరించిన సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డిని పట్టణ 11వ వార్డు వైసిపి ఇన్చార్జ్ ఉత్తమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువు తాండవం చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది- బీజేపీ




అగ్నిన్యూస్,మార్కాపురం : పశ్చిమ ప్రకాశం కరువుతో విలయతాండవం చేస్తుంటే ప్రభుత్వం పట్టిపట్టనట్టు వ్యవహరిస్తూ చోద్యం చూస్తోందని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ పేర్కొన్నారు. బుధవారం పశ్చిమ ప్రకాశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ వర్షాలు లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో మిర్చి పంటలు నష్టపోయిన రైతుకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పత్తి రైతుకు 50 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నుండి నీరు వస్తే జలకలతో రైతులు ఆనందంగా ఉండవలసిన సమయాన సరియైన సమయానికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడంతో రైతులకు ఎంతో నష్టం జరిగినందున వెలుగొండ ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికార పార్టీ ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఉన్నం శీను, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురవరం వీర రాఘవరెడ్డి, అసెంబ్లీ ఒంగోలు జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండ్రుపిచ్చయ్య, మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ కృష్ణారావు, వైపాలెం కన్వీనర్ ప్రసాద్, జిల్లా సెక్రటరీ చిన్నయ్య, సీనియర్ నాయకులు పైడిమర్రి శ్రీనివాసరావు, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మీదేవి, అశోక్, గండి వీరారెడ్డి, దేవిశెట్టి శేఖర్, మురళి, కటకం రంగారావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గ్రందే సత్యం, వెంకటరమణ, గోనుగుంట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ నూతన కమిటీ ఎంపిక




అగ్ని న్యూస్, ఒంగోలు: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)ఒంగోలు నూతన నగర కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజశేఖర్ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ 1949లో స్థాపించబడి, ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ నిరంతరం విద్యార్థుల్లో దేశభక్తి నింపుతూ ముందుకు సాగుతుంది అన్నారు. విద్యార్థి సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం ముందుండి పోరాడుతుందని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. ఏబీవీపీ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి అయిందని గడిచిన 75 సంవత్సరాలలో అనేక విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు చేసి అనేక సమస్యలపై విజయం సాధించిందని అన్నారు. అనేకమంది విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఏబీవీపీది అన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన నగర కమిటీని ప్రకటించారు.ఒంగోలు నూతన నగర కార్యదర్శిగా అయ్యప్ప, సహాయ కార్యదర్శులుగా శామ్యూల్, గురునాథ్, కిరణ్, ఈశ్వర్,నగర వైస్ ప్రెసిడెంట్ గా అనిల్, ప్రశాంత్

ఎస్ఎఫ్ఎస్ నగర కార్యదర్శిగా ఆదిల్, సహాయ కార్యదర్శులుగా ప్రసన్న, అభి, ఎస్ఎఫ్డీ నగర కార్యదర్శిగా చందు, సహాయ కార్యదర్శులుగా యశ్వంత్, నగర కార్యవర్గ సభ్యులుగా రామ్ కుమార్, రాకేష్, వెంకట్, యానోశ్, స్టీఫెన్ లను ఎన్నుకోవడం జరిగింది.

Printed, Published and owned by K.V.Ramanarao APTEL 0548\01\1997 SV Printers Markapur. (K.Rama Krishna . 9441533080|8309890844)